క్లుప్తంగా

బీఆర్‌ఎస్‌లో చేరిక



ఎర్రవల్లిచౌరస్తా: ఇటిక్యాల మండలంలోని సాతర్ల గ్రామానికి చెందిన 60 మంది కాంగ్రెస్ నాయకులు ఆదివారం బీఆర్‌ఎస్ నాయకుడు కొప్పుల లక్ష్మీనారాయణరెడ్డి ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ నాయకుడు చల్లా వెంకట్రామిరెడ్డి సమక్షంలో చేశారు. కర్నూల్ పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే నివాసంలో ఆయన పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో నాయకులు దామోదర్‌రెడ్డి, మద్దిలేటి, రాముడు, నవీన్ రెడ్డి, కార్యకర్తలు, తదితరులు ఉన్నారు.

వాహనాల తనిఖీ

కేటీదొడ్డి: మండల కేంద్రంలో ఆదివారం పోలీసులు వాహనాల తనిఖీలు చేపట్టారు. ఇందులో భాగంగా రెండ డీజిల్ ట్యాంకర్ల వాహనాలను తనిఖీ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అనంతరం వేబిల్లు, ఇన్‌వాయిస్ బిల్లులు చూపడంతో ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆదేశాల మేరకు వదిలిపెట్టినట్లు ఎస్ వెంకటేశ్ తెలిపారు.

ముగిసిన క్రికెట్ టోర్నమెంట్



ఎర్రవల్లిచౌరస్తా: ఇటిక్యాల మండలంలోని పెద్ద దిన్నెలో లక్ష్మీవెంకటేశ్వర జాతర సందర్భంగా నిర్వహించిన గ్రామ స్థాయి క్రికెట్ టోర్నీ ఆదివారం ముగిసింది. ముఖ్య అతిథులుగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు రామచంద్రారెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి రాజగోపాల్‌లు హాజరై విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడాకారులకు బంగారు భవిష్యత్ ఉంటుందన్నారు. చదువుతో పాటు క్రీడలు అవసరమన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు జగదీష్‌రెడ్డి నాయకులు కేకేరెడ్డి, తిరుమల్‌రెడ్డి, తిమ్మారెడ్డి, మానిక్యారెడ్డి, శేఖర్, నర్సింహ, కృష్ణ, తదితరులు ఉన్నారు.

అనాథలకు ఆర్థిక సాయం



ఉండవెల్లి: మండలంలోని కంచుపాడులో ముగ్గురు అనాథ పిల్లలకు సెంట్రింగ్ కార్మికులు రూ.25 వేలు ఆర్థికసాయం అందజేశారు. కార్మికులు డబ్బులను పోగు చేసి ఆదివారం నగదు అందజేశారు. కార్యక్రమంలో కార్మికులు అబ్దుల్ ఖాదర్, నరసింహ, కృష్ణ, శేషు, వేణు, శ్రీరాములు, గోవిందు, వెంకటేశ్వర్లు, మధు, తదితరులు పాల్గొన్నారు.

బెంచీల ఏర్పాటు



రాజోళి: ప్రయాణికులు, బాటసారులు సేద తీరేందుకు ఎంపీటీసీ పరమేష్ నాయుడు ఆదివారం బెంచీలను వితరణ చేశారు. మండలంలోని పచ్చర్లలో ఆయా గ్రామాల వెళ్లేందుకు ప్రయాణికులు రోడ్లపైనే పడిగాపులు కాసేవారు. దీంతో సోదరుడు రమణ జ్ఞాపకార్థం బెంచీలను ఏర్పాటు చేసినట్లు ఎంపీటీసీ తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సంధ్య, శ్రీనువాసులు వాల్మీకి నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ రహిత సమాజం కోసం కృషి



శాంతినగర్: ప్లాస్టిక్ రహిత సమాజం కోసం అందరం కృషి చేద్దామని పట్టణ సేవ సమితి వడ్డేపల్లి సభ్యులు షేక్ అస్లాం షరీఫ్, దాసువరం నాగరాజు అన్నారు. వడ్డేపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 4వ వార్డులో ఆ సమితి ఆధ్వర్యంలో ఆదివారం బట్ట సంచులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు ప్లాస్టిక్ వాడకం వల్ల కలిగే దుష్ప్రభావాలను వార్డు సభ్యులకు వివరించారు. భవిష్యత్తులో అన్ని వార్డుల్లో బట్ట సంచులను అందజేస్తామని పేర్కొన్నారు. వడ్డేపల్లి మున్సిపాలిటీని ప్లాస్టిక్ రహితంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. కార్యక్రమంలో శాంతినగర్ సేవాసమితి వడ్డేపల్లి సభ్యులు గురు, ఖలీల్, వెంకటేష్‌లు పాల్గొన్నారు.



ఇటిక్యాల కొండేరులో పాల్గొన్న మాజీ ఎంపీ మందా జగన్నాథం



ఎర్రవల్లిలో కేక్ కట్‌చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

అంబరాన్నంటిన సంబరం

- ఘనంగా నూతన సంవత్సర వేడుకలు
- ఆలయాలకు పోటెత్తిన భక్తులు



గట్టులో కేక్ కట్ చేస్తున్న సర్పంచు ధనలక్ష్మి



మల్దకల్‌లో జెడ్పీటీసీ ప్రభాకర్‌రెడ్డి దంపతులను సన్మానిస్తున్న ఆలయ చైర్మన్

ఎర్రవల్లిచౌరస్తా: ఇటిక్యాల మండలంలోని ఆయా గ్రామాలలో ఆదివారం నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కొండేరులో మాజీ ఎంపీ, ఢిల్లీలో తెలంగాణ రాష్ట్ర ప్రత్యేక అధికార ప్రతినిధి డాక్టర్ మందా జగన్నాథం, ఎర్రవల్లిలో డీసీసీ ప్రసిడెంట్ పటేల్ ప్రభాకరెడ్డిలు కేక్ కట్‌చేసి నాయకులు, కార్యకర్తలకు తినిపించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా గ్రామాల్లో రంగురంగుల ముగ్గులు వేశారు.

శాంతినగర్: ఆంగ్ల నూతన సంవత్సర వేడుకలను వడ్డేపల్లి మున్సిపాలిటీ, మండలంలోని ఆయా గ్రామాల్లో ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. శనివారం అర్ధరాత్రి నుంచే సంబరాలు మొదలయ్యాయి. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే డాక్టర్ అబ్రహం, మాజీ ఎమ్మెల్యే చల్లా వెంకట్రామిరెడ్డి, డాక్టర్ అజయ్, మాజీ జెడ్పీటీసీ శ్రీనివాసులును నాయకులు కలిసి బొకేలు ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఆర్డీఎస్ మాజీ చైర్మన్ సీతారామిరెడ్డి, జెడ్పీటీసీ కాశపోగు రాజు, మండల అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, నాయకులు రవి రెడ్డి, సుబ్బారెడ్డి, కౌన్సిలర్ అజయ్‌కుమార్, మల్లికార్జున్, మురళీశ్రీనివాస్, హనుమంతు, బతుకన్న, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

అలంపూర్: పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలోని ఆయా మండలాల నాయకులు ఎమ్మెల్యే డాక్టర్ వీఎం అబ్రహంను నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా వడ్డేపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ కరుణ ఎమ్మెల్యేను కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

గట్టు: మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో ఆదివారం నూతన సంవత్సర వేడుకలను జరుపుకున్నారు. మండల కేంద్రంలోని దళితవాడ చర్చిలో సర్పంచు ధనలక్ష్మి చిన్నారులతో కలిసి కేక్ కట్ చేశారు. కొత్త సంవత్సరం కొత్త ఆశలతో ముందుకు సాగాలని సర్పంచు ఆకాంక్షించారు. కార్యక్రమంలో దేవన్న, గోపాల్, ప్రభు, తిమ్మప్ప, కరెంట్ బొజ్జన్న, పాస్టర్, మహిళలు, చిన్నారులు పాల్గొన్నారు.

మానవపాడు: మండలంలోని ఆయా గ్రామాలలో 2022 సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ 2023 సంవత్సరానికి ఘనంగా స్వాగతం పలికారు. పటాసుల మోతలు, యువత కేరింతల నడుమ సంబరాలు చేసుకున్నారు.

మల్దకల్: ఆదిశిలా క్షేత్రమైన స్వయంభూ లక్ష్మీవెంకటేశ్వరస్వామి ఆలయంలో ఆదివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. నూతన సంవత్సరం 2023 పురస్కరించుకుని వివిధ గ్రామాలు, పట్టణాల నుంచి భక్తులు ఆలయానికి పెద్ద సంఖ్యలో హాజరు కావడంతో ఆలయ ప్రాంగణమంతా భక్తులతో కిక్కిరిసిపోయింది. అదే విధంగా జెడ్పీటీసీ ప్రభాకర్‌రెడ్డి దంపతులు ఆలయంలో పూజలు నిర్వహించారు. ఆలయ చైర్మన్ ప్రహ్లాదరావు సాదర స్వాగతం పలికి మెమెంటోను అందజేశారు. కార్యక్రమంలో ఈఓ సత్యశ్చంద్రారెడ్డి, ఆయా పార్టీలకు చెందిన నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

రజకుల అభ్యున్నతే లక్ష్యం



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

శాంతినగర్: రజకుల అభ్యున్నతే లక్ష్యమని రజక సంఘం జిల్లా అధ్యక్షుడు నరసింహులు అన్నారు. ఆదివారం వడ్డేపల్లి మున్సిపాలిటీ పరిధిలోని శాంతినగర్‌లో వడ్డేపల్లి మండల రజక సంఘం అధ్యక్షుడు వెంకట్రాములు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ఆయన హాజరై రజక సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శాంతినగర్‌లో రజకులు ర్యాలీ నిర్వహించారు. రామాపురం రోడ్డులోని చాకలి ఐలమ్మకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం నరసింహులు మాట్లాడుతూ రజకులు సామాజిక వెనుకబాటుతనం, కుల వివక్ష, అణచివేత వీటన్నింటిని ఎదుర్కొని ముందుకు వెళ్లాలంటే చైతన్యం కావాలన్నారు. యువకులంతా చదువుకొని అభివృద్ధిలోకి రావాలన్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల్లో భాగంగా రజకులకు ఉచిత మీటర్లు ఇస్తామని హామీ ఇచ్చి ఇప్పుడు బిల్లులు బాదడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర రజక ఉద్యోగ సంఘం కార్యదర్శి నాగేష్, క్రాంతిదళ్ ఓయూ అధ్యక్షుడు నాగేష్‌యాదవ్, కన్వీనర్ గొనింటి వీరేష్, రజక సంఘం ఉపాధ్యక్షుడు తిప్పన్న, రాఘవేంద్ర, రామకృష్ణ, ఆయా మండలాలకు చెందిన రజకులు పాల్గొన్నారు.

ముగిసిన వింటర్ ఫెస్ట్



అలంపూర్: పట్టణంలోని మాంటిస్సోరి పాఠశాలలో నూతన సంవత్సరం పురస్కరించుకొని వింటర్ ఫెస్ట్ పేరుతో నాలుగు రోజులుగా వేడుకలు ఘనంగా నిర్వహించారు. చివరిరోజు ఆదివారం వింటర్ ఫెస్ట్, కర్టన్ రైజర్స్, ఇంగ్లిష్ నైట్, ఫన్ గేమ్స్ వంటి కార్యక్రమాలతో విద్యార్థులు ఆకట్టుకున్నారు. 2022కు వీడ్కోలు పలుకుతూ కొత్త సంవత్సరాన్ని ఆహ్వానిస్తూ విద్యార్థులు పలు కార్యక్రమాలు, ఆట–పాటలను ప్రదర్శించారు. రాత్రి 12 గంటలకు పటాసులు కాల్చి సంబురాలు జరుపుకున్నారు. అనంతరం ఫైర్ క్యాంపు ఏర్పాటు చేసి చుట్టూ డ్యాన్సులతో అలరించారు. ఒకరిని ఒకరు కలుసుకొని విద్యార్థులు నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పుకున్నారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ కేఎస్‌వీ రవిప్రకాష్, ప్రిన్సిపాల్ నాగలక్ష్మిలు తదితరులు పాల్గొన్నారు.



నూతన కార్యవర్గం ఎన్నిక

గద్వాల అర్బన్: పశుసంవర్ధక శాఖ నాల్గో తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా నూతన కార్యవర్గాన్ని ఆదివారం స్థానికంగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆ సంఘం రాష్ట్ర కోశాధికారి మల్లేష్ ఆధ్వర్యంలో ఎన్నికను నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడిగా బంగి కృష్ణయ్య, ప్రధాన కార్యదర్శిగా ఉస్మాన్ పాషా, కోశాధికారి ప్రకాష్, సహాయ అధ్యక్షుడు మధు, ఉపాధ్యక్షుడిగా సత్యమ్మ, అయూబ్, మురళీమోహన్, సంయుక్త కార్యదర్శులు సుజాత, ఫరూక్, లక్ష్మి, హరిచంద్ర, ఫాతిమా, రవి కిరణ్‌లు ఎన్నికయ్యారు. అనంతరం నూతనంగా ఎన్నికైన జిల్లా కార్యవర్గ సభ్యులను మల్లేష్ పూలమాల, శాలువాలతో సన్మానించారు.



నియామక పత్రాలను అందజేస్తున్న మల్లేష్

భక్తిశ్రద్ధలతో అయ్యప్ప పడిపూజ

ఆత్మకూర్: పట్టణంలో మతసామరస్యం వెల్లువిరిసింది. పట్టణానికి చెందిన ముస్లింలు అయ్యప్ప మాలాదారులకు అన్నదానం చేసి సోదరాభావాన్ని చాటుకున్నారు. పట్టణంలోని అయ్యప్పస్వామి సన్నిధానంలో ఆదివారం సిరాజ్, ఖాజాపాష, అనీస్‌అహ్మద్, లైక్‌పాష, అజ్హర్‌బేగ్ ఆధ్వర్యంలో అయ్యప్పస్వామి పడిపూజ మహోత్సవాన్ని నిర్వహించారు. స్వామివారికి అభిషేకం తదితర పూజలు చేశారు. అనంతరం దీక్షపరులకు, భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో అనిల్, శ్రీను, శ్రీకాంత్, రఘు, చందు, గాడిలక్ష్మణ్, హర్షగౌడ్, బాలు, నరేష్, పాండు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ

పెబ్బేరు రూరల్ (శ్రీరంగాపురం): సీఎంఆర్‌ఎఫ్ నుంచి మంజూరైన చెక్కులను ఆదివారం వనపర్తి క్యాంపు కార్యాలయంలో మంత్రి నిరంజన్‌రెడ్డి పంపిణీ చేశారు. మండలంలోని తాటిపాముల చెందిన జయంతికి రూ.15 వేలు, గుంటి గోపాల్ రూ.1.50లక్షలు, గుంటి వెంకటమ్మ రూ.17,500, చాకలి ఎల్లమ్మ రూ.35 వేలు, గొల్ల కురుమయ్య రూ 32,500, బీసం కొండారెడ్డికి రూ.38వేలు, ప్రశాంత్‌సాగర్ రూ.14 వేలు, చెన్నమ్మ రూ.20వేల చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ గాయత్రి, లబ్ధిదారులు పాల్గొన్నారు.

ప్రైవేట్ కళాశాలలకు ధీటుగా..

- ప్రియదర్శిని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల
- ప్రతి ఏటా ఉత్తమ ఫలితాలు



పియదర్శిని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల

గద్వాల అర్బన్: విశాలమైన కళాశాల ప్రాంగణం. ఎటు చూసినా పచ్చదనం. ఆహ్లాదకరమైన వాతావరణం. గద్వాల పట్టణంలోని ప్రియదర్శిని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలకు సొంతం. ప్రైవేటు కళాశాలలకు ధీటుగా ఉత్తమ ఫలితాలు. ప్రభుత్వం విద్యకు పెద్దపీట వేస్తున్నది. మహిళల చదువుపై ప్రత్యేక దృష్టి సారించింది. ఈ నేపథ్యంలో పట్టణంలో ప్రత్యేకంగా మహిళ డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేసింది. విద్యార్థినులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తూ నాణ్యమైన విద్యను అందిస్తున్నారు. విద్యార్థినులు ఉత్తమ ఫలితాలు సాధించే దిశగా అడుగులు వేస్తున్నారు.

ఐదు ఎకరాల స్థలంలో..

గద్వాల పట్టణంలో 2008–09 విద్యా సంవత్సరంలో మొదటగా ఎంఏఎల్‌డీ డిగ్రీ కళాశాలలో మహిళా డిగ్రీ కళాశాలను ప్రారంభించగా షిప్టుల పద్ధతిలో తరగతులను కొనసాగించారు. అయితే అక్కడ అరకొర తరగతి గదులు, సరైన సౌకర్యాలు లేకపోవడంతో అధునిక సౌకర్యాలతో 2018లో ప్రభుత్వం ప్రత్యేకంగా గద్వాల పట్టణ శివారులో ఐదు ఎకరాల స్థలంలో అన్ని హంగులతో ప్రియదర్శిని ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాల భవనం నిర్మించారు. ఈ కళాశాలలో ప్రత్యేకంగా క్రీడాస్థలంతో విద్యార్థినులకు మెరుగైన సౌకర్యాలతో కల్పిస్తూ నాణ్యమైన విద్యను అందిస్తున్నారు. అనుభవజ్ఞులైన అధ్యాపకులతో విద్యార్థినులకు పాఠాలను బోధిస్తున్నారు. దీంతో కళాశాలలోని విద్యార్థినులు ప్రైవేట్ కళాశాలలకు ధీటుగా ఉత్తమ ఫలితాలను సాధిస్తున్నారు. మూడుసార్లు ముగ్గురికి 10/10 పాయింట్లు సాధించడంతో పాటు అనేక మంది విద్యార్థినులు 9. 0 పాయింట్లకు పైగా సాధించడమే ఇందుకు నిదర్శనం. ఇక మరోవైపు విద్యలో వెనుకబడిన విద్యార్థినులపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారు. విద్యార్థినులకు స్కిల్స్ డెవలప్‌మెంట్ శిక్షణతో పాటు సౌకర్యాలు, భద్రత ఏర్పాటు చేశారు. అధ్యాపకుల బృందం సమష్టి కృషితో కళాశాలకు ప్రత్యేక గుర్తింపు లభించింది. కేంద్ర ప్రభుత్వ నేతృత్వంలోని నేషన్ అసిస్మెంట్ అండ్ అక్రిడిటేషన్ కౌన్సిల్(న్యాక్) నుంచి 'సి' గ్రేడ్ సాధించింది.

అధునాతన సైన్స్ ల్యాబ్స్

ప్రియదర్శిని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో వివిధ గ్రూపుల్లో ప్రస్తుతం 238 మంది విద్యార్థినులు చదువుతున్నారు. ఈ ఏడాది మొదటి సంవత్సరంలో వివిధ గ్రూపుల్లో 68 మంది అడ్మిషన్ పొందారు. కళాశాలలో తెలుగు, ఇంగ్లిష్ మీడియాల్లో బీఏ, బీకాం కంప్యూటర్, అప్లికేషన్, బీజెడ్‌సీ, బీజెడ్‌సీఎస్, ఎంపీసీ, ఎంపీసీఎస్ కోర్సులు అందుబాటులో ఉన్నాయి. విశాలమైన తరగతి గదులు, సైన్స్ ల్యాబ్స్, డిజిటల్, వర్చువల్ తరగతి గదులు, కంప్యూటర్ ల్యాబ్, స్పోకెన్ ఇంగ్లిష్, తాగునీటికి ప్లాంటు తదితర సౌకర్యాలు కల్పించారు. ఎల్‌సీడీ ప్రొజెక్టర్ ద్వారా విద్య బోధన. సీసీ కెమెరాల ద్వారా ప్రతి తరగతి గదిని ప్రత్యక్ష పర్యవేక్షణ చేపడుతున్నారు. ఇందుకు గాను ఒక పోలీసు సిబ్బందితో నియమించి భద్రతను ఏర్పాటు చేశారు. ఇదిలా ఉండగా విద్యార్థినులకు కళాశాల ఆవరణంలోనే హాస్టల్ వసతి కల్పిస్తే మరింత మంది వివిధ గ్రామాల్లోని విద్యార్థులు చదువుకునేందుకు వీలుగా ఉంటుందని పలువురు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు.

హాస్టల్ సౌకర్యం కల్పించాలి

పట్టణంలోని హాస్టల్‌లో ఉండి చదువుకుంటున్నా. ప్రతిరోజు హాస్టల్ నుంచి నడుచుకుంటూ కళాశాలకు వస్తున్నాను. ఆర్టీసీ బస్టాండు నుంచి కళాశాల వరకు ఉదయం రూ.10, సాయంత్రం రూ.10 చెల్లించాల్సి వస్తుంది. కళాశాలలో ఆవరణలోనే ప్రత్యేక హాస్టల్ వసతి కల్పించాలి.

– పద్మమ్మ, మొదటి సంవత్సరం

అందుబాటులో అన్ని కోర్సులు



కళాశాలలో తెలుగు, ఇంగ్లిష్ మీడియంలో అన్ని కోర్సులు అందుబాటులో ఉన్నాయి. క్రమశిక్షణతో కూడిన విద్యాబోధనతో ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నాం. విద్యార్థుల కృషి, తల్లిదండ్రుల ప్రోత్సాహం బాగుంది. కళాశాలలో ప్రవేశాలు పెంచే విధంగా జిల్లాలోని ఆయా గ్రామాల్లో ప్రచారం చేస్తున్నాం. కళాశాలలోని సౌకర్యాలు, బోధనపై వివరిస్తున్నాం. ప్రతి ఏడాది దోస్త్ ద్వారా విద్యార్థులకు ఉచితంగా ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ చేపడుతున్నాం.

– ఎస్.జే. సంపత్ కుమార్, ప్రిన్సిపాల్

కళాశాలకు వెళ్లేందుకు ఇబ్బందులు

కళాశాలలో సౌకర్యాలు బాగున్నాయి. పట్టణానికి కళాశాల దూరంగా ఉంది. కళాశాలకు బస్సు సౌకర్యం లేదు. దీంతో కళాశాలకు రావడానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. కళాశాలకు సమీపంలోని గ్రామాలకు వెళ్లేందుకు సమయానికి బస్సు సౌకర్యం లేదు. కళాశాల నడుచుకుంటూ వెళ్తున్నాం

– సింధూజ, మొదటి సంవత్సరం

వైభవంగా వేంకటేశ్వరస్వామి కల్యాణం



పట్టు వస్త్రాలు తీసుకొస్తున్న ఎమ్మెల్యే అబ్రహం దంపతులు

ఎర్రవల్లిచౌరస్తా: ఇటిక్యాల మండలం పెద్దదిన్నెలో వెలసిన లక్ష్మీవెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా బ్రహ్మోత్సవాలలో భాగంగా రెండో రోజు సుప్రభాతసేవ, ద్వారతోరణం, ధ్వజకుంభారాధనలు, కలశ స్థాపన, ధ్వజారోహణ, అగ్నిప్రతిష్ఠ, ఆవాహిత దేవతా హోమాలు, లఘుపూర్ణాహుతి, నివేదన హారతి, తీర్థగోష్ఠి వంటి ప్రత్యేక పూజా కార్యక్రమాలను వేద మంత్రాల నడుమ నిర్వహించారు. అనంతరం లక్ష్మి అనంతరం శ్రీవారి కల్యాణతంతును నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అబ్రహం దంపతులు ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలను సమర్పించారు. అంతకు ముందు ఎమ్మెల్యే దంపతులను ఆలయ సాంప్రదాయం ప్రకారం పూర్ణకుంభంతో స్వాగతం పలికి శేష వస్త్రాలతో సత్కరించి తీర్థ ప్రసాదాలను అందించి ఆలయ చరిత్రను గురించి వివరించారు. అనంతరం స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి ఎమ్మెల్యే నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సుజాతమ్మ, సర్పంచ్ గోవర్ధన్‌రెడ్డి, నాయకులు డాక్టర్ వీఎం అజయ్, ఆలయ అర్చకులు, ప్రజా ప్రతినిధులు, పాల్గొన్నారు.

ముక్కోటి ఏకాదశికి ఏర్పాట్లు పూర్తి



రాజోళి నారాయణస్వామి ఆలయంలో..



కేటీదొడ్డిలో హారతులతో ఊరేగింపుగా..

రాజోళి: మండల కేంద్రంలోని నారాయణ స్వామి ఆలయంలో సోమవారం ముక్కోటి ఏకాదశి పురస్కరించుకొని వారం రోజుల నుంచి భక్తుల కోసం ఉత్తర ద్వారం దర్శనం కోసం ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. ఆదివారం ఆలయంలో ఉత్తర ద్వారం వద్ద పూలతో అలంకరించి ఏర్పాట్లు పూర్తి చేశారు.

స్వామివారికి బంగారు కిరీటం అలంకరణ

కేటీదొడ్డి: మండల కేంద్రంలోని పాగుంట లక్ష్మీవేంకటేశ్వరస్వామి ఆలయంలో వైకుంఠ ఏకదశి పురస్కరించుకొని సర్వం సిద్ధం చేశారు. స్వామివారి 150 కేజీలతో తయారు చేసిన బంగారం కిరీటం అలంకరించనున్నారు. స్వామి వారికి కిరీటం, శంఖు, చక్రం అభయహస్తం, కవచం, కమలాలు, హస్తాలు, మకర కుండనాలు అమ్మవారికి ముక్కపుడుక, హారము, ఆభరణలతో అలంకరణ, కోసం సుమారు దాతల సహాయంతో బంగారు కిరీటం చేయించారు. ఆదివారం స్వామివారికి పూజలు నిర్వహించి పల్లకిసేవలో ఊరేగించారు. అనంతరం మహిళలు ఆంజనేయస్వామి నుంచి వేంకటేశ్వరస్వామి వరకు హారతులతో ఊరేగింపుగా వచ్చారు.



ఉత్తనూరులో ధన్వంతరి వేంకటేశ్వర స్వామి..

అయిజ: ముక్కోటి ఏకాదశి సోమవారం పురస్కరించుకొని ఆలయాలు ముస్తాబయ్యాయి. పట్టణంలోని మద్దిలేటి లక్ష్మీనరసింహస్వామి ఆలయంతోపాటు పట్టణ సమీపంలోని స్వయంభు కట్టకింది తిమ్మప్ప స్వామి ఆలయాలను విద్యుత్ దీపాలతో అలంకరించారు. అదేవిధంగా మండలంలోని ఉత్తనూరులో అర్జునుడు మనువడు జనమేజయ మహారాజు ప్రతిష్ఠించిన ధన్వంతరి వేంకటేశ్వర స్వామి ఆలయాన్ని ముస్తాబు చేసారు. తెల్లవారుజామున 4–30 నుంచి ఉత్తర ద్వారం నుంచి ప్రవేశించేందుకు ఆలయ కమిటీవారు అన్ని ఏర్పాట్లు చేసారు. తీర్థ ప్రసాదాలతోపాటు భక్తులకు భోజన వసతి కల్పిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

నిరుపయోగంగా పశువుల నీటితొట్లు

మల్దకల్: మండలంలోని బిజ్వారం, పెద్దొడ్డి, ఎద్దులగూడెం, అమరవాయి గ్రామాల్లో పశువుల దాహార్తిని తీర్చేందుకు ఏర్పాటు చేసిన నీటితొట్లు నిరుపయోగంగా ఉన్నాయి. గతంలో నిర్మించిన నీటితొట్లు మూగజీవాలకు ఎంతగానో ఉపయోగపడేవి. ప్రస్తుతం నీటితొట్లకు నల్లా కనెక్షన్‌లు లేకపోవడంతో అవి నిరుపయోగంగా మారాయని రైతులు పేర్కొన్నారు. ఇప్పటికైనా ఆయా గ్రామాల సర్పంచులు, అధికారులు నిరుపయోగంగా ఉన్న నీటి తొట్లను వినియోగంలోకి తీసుకురావాలని పలు గ్రామాల రైతులు కోరుతున్నారు.



బిజ్వారంలో నీటితొట్టిలో చెత్తా చెదారం

మార్కెట్ కమిటీ సభ్యులకు సన్మానం

వనపర్తిటౌన్: స్థానిక మార్కెట్ కమిటీ చైర్మన్ రమేష్ గౌడ్, సభ్యులను జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం భవనంలో ఆదివారం శాలువాలతో ఘనంగా సన్మానించారు. ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి మాట్లాడారు.. పార్టీలో పని చేసేటప్పుడు చిన్న హోదా, పెద్ద హోదా అనే వ్యత్యాసాలు చూడకుండా పని చేయాలని, ప్రజలకు దగ్గర్లో వారి సమస్యలకై పోరాడేవాడు నిజమైన నాయకుడు అని అన్నారు. వచ్చే ఎన్నికల్లో గెలుపే ధ్యేయం పనిచేయాలన్నారు. కార్యక్రమంలో చైర్మన్ గట్టుయాదవ్, వైస్ చైర్మన్ శ్రీధర్, సూర్యవంశం, గిరి రెడ్డి, యుగంధర్‌రెడ్డి, శంకరమ్మ, పరంజ్యోతి, బాలకృష్ణ, శ్రీనివాసులు, వెంకటేశ్, తదితరులు పాల్గొన్నారు.